కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి

- శ్రీరాంపూర్‌లో 3000 సింగరేణి స్థలాలకు పట్టాలు ఇచ్చాం
- శ్రీరాంపూర్ మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రచారం

శ్రీరాంపూర్ : ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 : నస్పూర్ మున్సిపాలిటీ, శ్రీరాంపూర్, నస్పూర్ ఏరియాలో 3000 మంది సింగరేణి స్థల నివాసులకు పట్టాలు కల్పించాం, బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు కోరారు. మంగళవారం సాయంత్రం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ అరునక్కనగర్, భగత్‌సింగ్‌నగర్, ఆర్కే 8కాలనీ రోడ్‌లో వాడ వాడాలా, ఇంటింటా మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, నస్పూర్ మాజీ మున్సిపల్ చైర్మెన్ ఇసంపెల్లి ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు మల్లెత్తుల రాజేంద్రపాణి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్యలతో కలిసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు శ్రీరాంపూర్, నస్పూర్ ఏరియా సింగరేణి స్థలం 185 ఎకరాల్లో నివాసం ఉంటున్న 3300 కార్మిక కుటుంబాలకు, ప్రజలకు ఇల్ల స్థలాల పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పట్టాలు కల్పించిన కేసీఆర్‌కు ఓటు ద్వారా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆబీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గర్సె రామస్వామి, కౌన్సిలర్లు అన్న పూర్ణ మోహన్, నాయకులు రవిగౌడ్, తిరుపతి, శ్రావణ్, పెర్క సత్తయ్య, ప్రవీణ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, ఏప్రిల్ 30: పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. చెన్నూర్‌లో 12వ వార్డులో మంగళవారం గడపగడపకూ ఎన్నికల ప్రచారాం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జోడు శంకర్, మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, కొండపర్తి వెంకటరాజం, భారతి, ఆరీఫ్ తదితరులున్నారు.

మందమర్రిలో..

మందమర్రి, ఏప్రిల్ 30: పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మందమర్రి పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు దీపక్‌నగర్, ఒకటవ జోన్, సీఎస్ఐ చర్చి ఏరియాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం

మందమర్రి : ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

చేశారు. మే 4న మంచిర్యాలలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రోడ్ షో కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు మొగురం శ్రీనివాస్, బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్ కుమార్, ఓ.రాజశేఖర్, బండారి సూరిబాబు, గాలిపెల్లి తిరుపతి, ఎండీ పాషా, వెంకటేశ్, రమేశ్, మొగురం రాకేశ్, జూల శ్రీనివాస్, మహిళా నాయకురాలు అమృత తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఇంటింటా ప్రచారంలో నాయకులు

రెబ్బెన, ఏప్రిల్ 30 : రెబ్బెన, ధర్మారం గ్రామాల్లో ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, వైస్ఎంపీపీ గజ్జల సత్యనారాయణ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటేసి ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మహిళా మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, మన్యం పద్మ, దుర్గరావు, తిరుపతి పాల్గొన్నారు.

రెబ్బెన : ధర్మారంలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు

బీఆర్ఎస్‌లో చేరికలు

పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ కిరణ్, దహేగాం మాజీ జడ్పీటీసీ తిరుపతి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 30: కాగజ్‌నగర్‌లోని ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కిరణ్, దహేగాం మాజీ జడ్పీటీసీ తిరుపతి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్సీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో సమష్టిగా కృషి చేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ గిరిశ్‌కుమార్, కౌన్సిలర్లు శరత్, మిన్‌హాజ్, నాయకులు రాణా ప్రతాప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

వివేక్ లీడర్ కాదు... బిజినెస్ మ్యాన్

- బీఆర్ఎస్‌ను వీడడం తప్పుడు నిర్ణయం
- ఎంపీ వెంకటేశ్‌నేత

మంచిర్యాలటౌన్, ఏప్రిల్ 30: చెన్నూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ తండ్రి వివేక్ అసలు లీడరే కాదని, ఆయన ఒక బిజినెస్ మ్యాన్ అని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేత అన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ చేరి, అనంతరం బీజేపీలో చేరిన ఆయన మంగళవారం మంచిర్యాలలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ బీఫామ్ ఇవ్వడంతోనే తాను ఎంపీ అయ్యానని, బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరడం తన తప్పుడు నిర్ణయమన్నారు. ఫిబ్రవరి 6న కాంగ్రెస్‌లో చేరిన తనకు అందులో ఉన్న 2 నెలల 25 రోజులు 25 సంవత్సరాలుగా అనిపించిందని, అనేక అవమానాలు, అగౌరవాలు, అవహేళనలు, అప్రశాంతతకు గురయ్యానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి, అబద్దపు ప్రచారాను చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. వందల కోట్లు ఆర్‌జీ టాక్స్‌పే చేసి దళితుల జీవితాలతో కాకా కుటుంబం ఆటలు

మాట్లాడుతున్న ఎంపీ వెంకటేశ్‌నేత, పక్కన వెరబెల్లి రఘునాథ్

ఆడుతుందన్నారు. వివేక్ కొడుకు, ఎంపీ అభ్యర్థి వంశీకి ఓటేయడం వల్ల ఈ ప్రాంతానికి ఓరిగేదేమీ లేదని, ఇన్నేళ్లలో కాకా కుటుంబం పదవులు అనుభవించి ఒక్క పరిశ్రమనైనా ఏర్పాటుచేయలేదన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, నాయకులు తులా ఆంజనేయులు, ఆరుముళ్ల పోశం, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి

కార్మిక కష్టాలు తెలిసిన నాయకుడు ఈశ్వర్

కార్మికులతో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

మందమర్రి, ఏప్రిల్ 30: సింగరేణి బొగ్గుగని కార్మికుల కష్టాలు తెలిసిన గని కార్మికుడిగా పని చేసిన బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కే మద్దతు ఇవ్వాలని సింగరేణి మందమర్రి ఏరియాలోని వర్క్‌షాప్ కార్మికులను టీబీజీకేఎస్ నాయకులు కోరారు. మంగళవారం టీబీజీకేఎస్ నాయకులు వర్క్‌షాప్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్ తదితర సంఘాలు రద్దు చేయించిన డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్ పథకాన్ని కారుణ్య నియమాకాల పేరిట అమలు జరిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి ఓ.రాజశేఖర్, కేంద్ర నాయకుడు బడికెల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ కార్యదర్శిగా రాజీనామా

శ్రీరాంపూర్, ఏప్రిల్ 30 : శ్రీరాంపూర్ ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి పదవికి, యూనియన్‌కు రాజీనామా చేస్తున్నట్లు సమ్ము రాజయ్య పేర్కొన్నారు. మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ నాయకులు విధానాలు నచ్చక, ఏకపక్ష నిర్ణయాలు వ్యతిరేకిస్తూ యూనియన్ పదవికి, యూనియన్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీరాంపూర్ ఏరియాలో యూనియన్ బలోపేతానికి కృషి చేసినప్పటికి తగిన గుర్తింపు ఇవ్వక పోవడంతో మనస్తాపానికి గురయ్యానని చెప్పారు. కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని చెప్పారు.

మే డే దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

రెబ్బెన, ఏప్రిల్ 30: కార్మిక దినోత్సవం 138వ మే డే వేడుకలు సింగరేణిలో కార్మికులు ఘనంగా నిర్వహించుకోవాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి టౌన్‌షిప్‌లో మంగళవారం టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకుడు మంగీలాల్, నాయకులు రాజేశం, శ్రీనివాస్, గణపతి, మల్లయ్య పాల్గొన్నారు.

పెద్దపల్లిలో కాంగ్రెస్‌ను ఓడిస్తాం

- ఎమ్మార్పీఎస్ నేత చుంచు శంకర్‌వర్మ

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 30: మాదిగల అణువిదేతకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ఒక్క ఎంపీ సీటు కూడా కేటాయించకుండా మాదిగలకు ద్రోహం చేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చుంచు శంకర్‌వర్మ ఆరోపించారు. మంగళవారం సీసీసీ నస్పూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడ్డం ఫ్యామిలీ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి, మాదిగలకు, మాదిగ ఉప కులాలకు అవకాశాలు రాకుండా ధనబలంతో రాజకీయాలను శాసిస్తున్నారని విమర్శించారు. పెద్దపల్లిలో గడ్డం ఫ్యామిలీని, కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. ఈ సమావేశంలో గొడిసెల రాజు, అట్కపురం రాయమల్లు, చిప్పకుర్తి మల్లేశ్, దేవి రాజ్‌కుమార్, తదితరులున్నారు.

మాదిగల ఓటు అడిగే హక్కు బీజేపీకి లేదు

తాండూర్, ఏప్రిల్ 30 : తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని నరేంద్ర మోడీతో పాటు బీజేపీ నాయకులు హామీ ఇచ్చి పదేండ్లయినా వర్గీకరణ చేయలేదని, వారికి మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ విమర్శించారు. మంగళవారం తాండూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కుశ్నపల్లి నారాయణ మాదిగ, వడ్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు కడారి రమేశ్ మాదిగ, తదితరులున్నారు.

ప్రజల పక్షాన పోరాడేందుకే బీఆర్ఎస్‌లోకి..

మందమర్రి, ఏప్రిల్ 30: కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతి పక్షంలో ఉండి ప్రజల గొంతుక వినిపించడానికే తాను బీఆర్ఎస్‌లో చేరానని బీఆర్ఎస్ నాయకుడు ఎంవీ గుణ అన్నారు. బీఎస్పీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా కొనసాగిన గుణ సోమవారం రాత్రి చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ యువకులకు 40 వేల ఉద్యోగాలు ఇప్పిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కార్పొరేట్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఇప్పటి వరకు 40 మందికి కూడా ఉద్యోగాలివ్వలేదన్నారు. కొడుకు, కార్పొరేట్ వ్యాపారి అయిన వంశీని రాజకీయ కార్పొరేటర్‌గా చేసేందుకు ఆలోచిస్తున్నాడే తప్ప నియోజక వర్గ ప్రజలను ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రానున్న ఎన్నికలలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేసిన బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్ది శంకర్, కనకం రవీందర్, పూసాల ఓదెలు, వేల్పుల కిరణ్, ఇమ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫెయిలైతే సప్లిమెంటరీ రాయాలి

చెన్నూర్ టౌన్, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో ఫెయిలైన విద్యార్థులు అధైర్యపడవద్దని, జీవితం ఎంతో గొప్పదని చెన్నూర్ పట్టణ సీఐ కే రవీందర్ హితవు పలికారు. టెన్త్ ఫలితాల నేపథ్యంలో మంగళవారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఫెయిలైన వారు నిరాశ చెందవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, వెంటనే సప్లిమెంటరీకి సిద్ధం కావాలని సూచించారు.

ఉద్యోగ విరమణ సహజం

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 30 : విధుల్లో చేరిన నాటి నుంచి ప్రజాసేవలో అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ ఎంతో ముఖ్య ఘట్టమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ జీసీ సుబ్బారాయుడు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోతీలాల్ ప్రభుత్వ దవాఖాన పర్యవేక్షకుడు హరీశ్ చంద్రా రెడ్డి, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో అనిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.సులేమాన్ ఆర్ఎవోలు భీష్మ, శ్రీమన్నారాయణ, జిల్లా పశు వైద్య, సంవర్ధ శాఖ సంయుక్త సంచాలకుడు రమేశ్, డీఎంహెచ్‌వో పర్యవేక్షకుడు విశ్వేశ్వర్ రెడ్డి, చెన్నూర్, బెల్లంపల్లి, లక్షెట్టిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పర్యవేక్షకులు డా.సత్యనారాయణ, డా.రవి, డా.శ్రీనివాస్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సాగేలా రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. సభలు, సమావేశాల నిర్వహణ అనుమతులకు సువిధ యాప్‌లో 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్, ఆసిఫాబాద్ తహసీల్దార్ దేశ్‌పాండే, ఎన్నికల సూపరింటెండెంట్ మధుకర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీపీవో రవీందర్ సేవలు మరువలేనివి

సీపీవో రవీందర్ తన సేవల ద్వారా ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి ఎంతగానో పాటుపడ్డారని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఉద్యోగ విరమణ పొందిన సీపీవో దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సూక్ష్మ పరిశీలకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

నస్పూర్, ఏప్రిల్ 30 : ఎన్నికల విధులను సూక్ష్మ పరిశీలకుడు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావేశ్‌గుప్తా అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని ఎన్‌టీపీసీ, రామగుండంలోని ఈడీసీ మిలినీయం హాల్‌లో సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలపై సూక్ష్మ పరిశీలకుడు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రత్యేక బృందాలతో ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలుపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న రావేశ్‌గుప్తా

డీఎస్పీ లేదా పోలీస్ ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు కలిగి ఉండరాదని పేర్కొన్నారు. ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి నిషేధమన్నారు.

30 పోలీస్ యాక్ట్ అమలు

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 30 : శాంతిభద్రతల నేపథ్యంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి మే 1 నుంచి 31వ తేదీ వరకు 30 పోలీస్‌యాక్ట్ అమల్లో ఉంటుందని ఎస్పీ సురేశ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో

IN THE COURT OF THE HONOURABLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT MANCHERIAL

O.S.No. 180 of 2021

Between:-

K. Jagan Mohan Rao

.....Plaintiff

// AND //

Jakkula Venkata Swamy

.... Defendant

To

Jakkula Venkata Swamy, S/o Mallaiah, Aged: 50 Yrs, Occ: Singareni Employee, R/o. H.No. 3-80/1, Kankur, R/m Jaipur, Dist: Mancherial.

Whereas the above named the plaintiff has instituted the above suit against you. The said suit stands posted on: 08-05-2024 for your appearance and answer.

Therefore you are hereby directed to present either in person or through an advocate. at about 10-30 A.M., before the above said Honourable Court to answer the claim. Failing which, the matter will be heard and determined in your absence as set ex-parte.

" By order of the Hon'ble Court"

Date: 30-04-2024 Place: Mancherial

Sd/- P. Lalithaa Prasaad, Surendar Upadhyay & B. Srikanth

Advocates

Mancherial. Cell: 9849335011

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899

NT-311845-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కౌటాల, ఏప్రిల్ 30: అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మంగళవారం కన్నెపల్లి, గురుడుపేట గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఆయన పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు..

సీఎంఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జైపూర్, ఏప్రిల్ 30: కస్టమ్ రైస్‌మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇందారం లో మంజునాథ రైస్‌మిల్‌ను సందర్శించి మిల్లింగ్‌ను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను ఎఫ్‌సీఐకి అందించాలని సూచించారు.

నగదు పట్టివేత

దండేపల్లి, ఏప్రిల్ 30 : ఆదిలాబాద్ వైపు నుంచి ధర్మారం వైపు బొలెరో వాహనంలో ఆధారాలు లేకుండా ప్రయాణికుడు తరలిస్తున్న రూ.58,400ను నగదును తాళ్లపేట చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. ఈ వాహన తనిఖీల్లో ఎస్ఐ ఎల్.భూమేశ్, ఎస్ఎస్‌టీం ఇన్‌చార్జి విక్రం, ఏఎస్ఐ పున్నం, లింగన్న, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

పాముకాటుతో వృద్ధురాలి మృతి

దండేపల్లి, ఏప్రిల్ 30 : దండేపల్లి మండల కేంద్రానికి చెందిన కామెర భూమక్క(75) పాముకాటుతో మృతి చెందింది. దండేపల్లి ఎస్ఐ భూమేశ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 27న భూమక్క ఇంట్లో పనిచేస్తుండగా పాము కాటు వేసింది. కుటుంబ సభ్యులు పీహెచ్‌సీకి, అక్కడి నుంచి మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ ఈ నెల 29న చనిపోయింది. కుమారుడు పోషం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం దుకాణాలపై దాడులు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 30 : బెజ్జూర్ మద్యం దుకాణంలో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు గుర్తించి సోమవారం రాత్రి ఎక్సై జ్ అధికారులు దాడులు నిర్వహించారు. మద్యం దుకాణంపై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ స్పష్టం చేశారు.

అవబాడిహేటిలో కార్డెన్ సెర్చ్

చింతలమానేపల్లి, ఏప్రిల్ 30 : మండలంలోని లంబాడిహేటి, గుప్పగూడెం గ్రామాల్లో కాగజ్‌నగర్ డీఎస్పీ కురణాకర్, కౌటాల సీఐ సాదిక్ పాషా ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ, సీఆర్పీఎఫ్, టీఎస్ఎస్పీ బలగాలతో కలిసి మంగళవారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పోలీసులు ఇంటింటికీ తిరిగి సోదాలు నిర్వహించగా ఆయా ఇండ్లలో గుడుంబా తయారికి కోసం డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన 2 వేల లీటర్ల బెల్లం పానకం లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. దీంతో పానకాన్ని, గుడుంబా తయారీ సామగ్రిని వారు ధ్వంసం చేశారు. అదే విధంగా జర్పుల రవి, దరావత్ జమునా బాయి, బానోత్ సోని, కళావతి, జర్పుల శ్యాంలాల్, అజ్మీర పద్మ, జాట